ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం,  మార్చి 4  , 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము  II, నంబరు. 4

వికృతి నామ సం. మాఘ బ. 15

**FRIDAY, THE 4TH MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME II, NO. 4**

**13 PHALGUNA, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారం, మార్చి 4, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలుః

   వాగ్రూప సమాధానాలు

3. 2011-12 బడ్జెటు పై గౌ. ఆర్థిక మంత్రి సమాధానం.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు**
**2011, మార్చి 4వ తేది, శుక్ర వారం**
**పధ్నాల్గవ సమావేశపు పదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

----

MR. CHAIRMAN: Today, I have received three adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & others regarding need to adopt a resolution, requesting the Union Government to implement the Sri Krishna Committee's recommendations in favour of continuing integrated Andhra Pradesh State without any further delay and to clear the stalemate position in the State has been disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu & others regarding need to discuss about the statement made by the Union Home Minister, Sri Chidambaram on 01.03.2011 causing disturbances in Telangana Region has also been disallowed.

The third and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need for implementation of minimum wages to the contract Labours working in Municipal Corporations has also been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు ( విశాఖపట్టణం ) : సర్, మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. దాని గురించి చర్చించవలసిన అవసరం వుంది. రాష్ట్రంలో వున్న పరిస్థితిని దృష్టిలో వుంచుకుని కేంద్ర ప్రభుత్వం వారు వెంటనే చర్చించాలని, అట్లానే కౌన్సిల్ కూడా తీర్మానం చేయాలని, శ్రీకృష్ణ కమిషన్ రిపోర్టును ఆమోదిస్తూ ఒక నిర్ణయాన్ని ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని, ఆ మేరకు ఒక తీర్మానం ప్రవేశపెట్టాలని ఒక వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది.

రాష్ట్రంలో వారం పది రోజులుగా అన్ని రకాలుగా సహాయ నిరాకరణ ఉద్యమం జరుగుతోంది, ఇతమిద్ధమైన నిర్ణయాలు తీసుకోకపోవడంవల్ల అశాంతి అనేది రాష్ట్రంలో ఏర్పడింది. కాబట్టి శ్రీకృష్ణ కమిషన్ రిపోర్టు మీద చట్ట సభలలో చర్చించవలసిన అవసరం వుంది. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం కాబట్టి కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించాలి. మా డిమాండ్ ఏమిటంటే, ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా కొనసాగించాలనీ, శ్రీకృష్ణ కమిషన్ రిపోర్టులోని ఆరవ అంశాన్ని అమలు చేయాలనే నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయాలనీ, సభను ఎడ్జర్న్ చేసి దీనిపై చర్చ చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (ఖమ్మం) : సర్, రాష్ట్రంలో సమైక్యత వుండాలా లేక ప్రత్యేక రాష్ట్రం కావాలా అనే అంశం మీద కేంద్ర ప్రభుత్వం చాలా లోతుగా పరిశీలన చేసి శ్రీకృష్ణ కమిషన్‌ను వేసారు. శ్రీకృష్ణ కమిషన్

వారు ఒక సంవత్సరం కష్టపడి, రూ.50 కోట్లు ఖర్చు చేసి ఒక రిపోర్టు ఇచ్చారు. ఇచ్చి 2 నెలలు దాటిపోయింది. రెండు నెలలైతే రాత్రికి రాత్రే అనడం ఏమిటి ? నాలుగేళ్ల నుంచి ఏమి చేశారు ? 2004లో కండువాలు మార్చుకుని ఏమి చేశారు ?

( అంతరాయం )

అన్నిటినీ వాయిదా వేసి దీని గురించి చర్చించండి. మా అభిప్రాయం ఇదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి, యుపిఎ ప్రభుత్వం చెప్పాలి. The Congress Party has to spell out, as to what they are going to do with Sri Krishna Committee's Report. నా అభిప్రాయం సెపరేటుగా వుంది, పాయింట్ 5 కాని, 6 కాని ఇంప్లిమెంట్ చేయాలని అడుగుతాను. There must be a debate to decide as to on what lines, you are going to take the final decision. ఈ రాష్ట్రాన్ని ఇట్లా రావణాసుర కాష్టంలా తగలబెట్ట వద్దని కోరుతున్నాను. అందువల్ల ఈ అంశం మీద చర్చిస్తే మేము కూడా పాల్గొంటాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు(నల్గొండ ) : అధ్యక్షా, నేను వాయిదా తీర్మానం ఇచ్చాను. మునిసిపల్ కార్పొరేషన్లలోను, మునిసిపాలిటీలలోను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు 70000 మంది ఫిబ్రవరి 28 నుంచి సమ్మె చేస్తున్నారు. మునిసిపల్ కార్పొరేషన్లలో పనులు జరగక చాలా ఇబ్బంది పడుతున్నారు. వర్కర్లకు జీతాలు లేవు. వారి సర్వీసులను పర్మనెంట్ చేయవలసిన అవసరం వుంది. వారికి కనీస వేతనాలు అమలు చేయాలి, జిఒ 3ను అమలు చేయాలని కోరుతున్నాను. వారు ఛలో హైదరాబాదు కార్యక్రమం పెట్టారు.

మిస్టర్ చైర్మన్ : ఇది జనరల్ డిస్కషన్‌లో వస్తుంది. మీరు బడ్జెట్ మీద మాట్లాడవచ్చు. దీనికి ఎడ్జర్నమెంట్ మోషన్ అవసరం లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : వారికి మినిమమ్ వేజెస్ వుండాలి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీల వారు అందులో వున్నారు. 6 నెలల నుంచి వారికి జీతాలు కూడా ఇవ్వడం లేదు.

MR. CHAIRMAN: I am not allowing like this. If you want, you come with a different motion under Rule 311, but before that, general discussion on Budget is there, you can mention this point then.

శ్రీ చుక్కా రామయ్య(వరంగల్ ఖమ్మం,నల్గొండ ) : సర్, బయట వున్న పరిస్థితులను మనం చూడడానికి నిరాకరిస్తే బయట వున్న ప్రజలు మన గురించి ఏమనుకుంటారో ఒకసారి ఆలోచించండి. మనకు విశాలాంధ్ర ఏర్పడక ముందు విశాలాంధ్ర ఉద్యమంలో నేను పని చేసిన వాడిని. విశాలాంధ్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఏ మేరకు అమలు చేసారు ? అమలు చేయకపోవడం వల్ల ఏర్పడిన దుస్థితిని చూడడానికి మనం నిరాకరిస్తే ప్రజలకు మనం ఏమి సమాధానం చెప్పాలి ? అందువల్ల ఆ విషయం గురించి చర్చించాలని తమను కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు ) : సర్, సమైక్యాంధ్ర అని మేమంటున్నాము, ప్రత్యేక తెలంగాణ అని వారంటున్నారు. ఎవరి అభిప్రాయాలను గురించి వారు చెప్పుకునే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఈ

దేశంలో పౌరులందరికీ వున్నాయి. ఇది ప్రజాస్వామ్య దేశం . ఢిల్లీలో పెద్దలు నాలుగు గోడల మధ్యా మాట్లాడి నిర్ణయం ఏమిటో బయటకు చెప్పకపోతే ఎట్లా ? ఈనాటి పరిస్థితికి కారణం ఏమిటో వారిని చెప్పమనండి. తెలంగాణా ఇస్తామనో, లేదనో చెప్పమనండి. అంతే కాని, నాలుగు గోడల మధ్యా మాట్లాడడం, కాంగ్రెస్ వారితో ఒక మాట మాట్లాడడం, అపోజిషన్ పార్టీల వారితో ఒక మాట మాట్లాడడం, పార్లమెంటులో ఒక మాట మాట్లాడడం సరి కాదు.

( ఈ దశలో మైకు కట్ చేయబడింది )

MR. CHAIRMAN: It is not a general discussion. I am not allowing that.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, మీకు ఒక చిన్న విజ్ఞప్తి ..

MR. CHAIRMAN: Enough is enough.

10.10

శ్రీ దాచూరి రామిరెడ్డి ( ప్రకాశం ): అధ్యక్షా, పెద్ద డిబేట్ చేయడానికి మీరేమో బడ్జెట్ డిస్కషన్ అన్నారు, అప్పుడు మాట్లాడతాము. కానీ, రాత్రి టీవీల్లో చూసిన తరువాత మే నెల దాకా కేంద్ర ప్రభుత్వం తెలంగాణా ఇచ్చేదీ, లేనిది చెప్పే పరిస్థితి లేదని స్పష్టంగా చెప్పారు. ఇక్కడేమో రాష్ట్రం మండిపోతోంది. ఈ మంటలను ఆర్పడానికి ప్రభుత్వం ఏం చేస్తుందనేది స్పష్టంగా చెబితే, ఆ తరువాత ఏదోఒకటి మనం మాట్లాడటానికి అవకాశముంది.

రెండవది, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు మధ్య విచక్షణ చూపిస్తూ బస్ పాసుల విషయంలో కేవలం ఎమ్మెల్యేలకు మాత్రమే అనుమతిచ్చారు. ఇది మాకు ప్రివిలేజ్. దీని మీద మీరు సహకరించి, మంత్రి గారికి ప్రతిపాదనలు పంపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి (గుంటూరు ) : అధ్యక్షా, ఈ విషయం గురించి చాలా సీరియస్‌గా తీసుకోవాలి. జీఓలో పైన పేరాగ్రాఫ్‌లో లెజిస్లేచర్ అని వుంది. క్రింద మూడవ పేరాగ్రాఫ్‌లో only MLAs అని వుంది. ఇది చాలా అవమానకరమైనటువంటి పరిస్థితి అధ్యక్షా. బస్‌పాసులకు సంబంధించి జీఓ ఇష్యూ చేశారు. మీరు ఫస్ట్ పేరాగ్రాఫ్‌లో చూశారు అధ్యక్షా. మూడవ పేరాగ్రాఫ్‌లో మాత్రం MLAs only అని రాశారు.

(ఈ దశలో సభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు తమ స్థానం వద్ద నిలబడి ఎమ్మెల్సీలకు కూడా బస్ పాసుల సౌకర్యం కల్పించే విషయమై మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించాలని గౌరవ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేయసాగారు)

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండమ్మా..

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః ఏంది సార్ ఇదీ. అందరూ కార్లు ఉన్నవాళ్లే వుంటారా? మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఎమ్మెల్సీలను అవమానపరచడం ఇది మొదటిసారి కాదు. మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత మీ మీద కూడా వుంది.

MR. CHAIRMAN: I have already taken action on this.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర రావు తమ స్థానం వద్ద నిలబడి తనకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఛైర్మన్‌ను అభ్యర్థించసాగారు)

Prabhakar Rao garu, I spoke to the Principal Secretary in this regard and he has assured of taking action. ఈ ప్రతిపాదన ఈ హౌస్ రాకముందు అంటే శాసనపరిషత్తు కాన్‌స్టిట్యూట్ కాకముందు కరస్పాండెన్స్ వచ్చింది. దాంట్లో కేవలం ఎమ్మెల్యేలని రాశారు. దానిపైన వాళ్లేమన్నారంటే స్పౌస్‌కు కూడా ఇవ్వాలా, అటెండెంట్‌కు ఇవ్వాలా అనే ప్రశ్న కూడా వచ్చింది. కానీ వాళ్లకివ్వము, only MLA అనే ఉద్దేంతోనే అప్పుడు నిర్ణయం తీసుకున్నాము. Certainly, we are going to consider this also. ఎమ్మెల్సీలకు ఇస్తాము, ఎక్స్ ఎమ్మెల్సీలకు కూడా ఇస్తాము, దాంట్లో ఏమీ డిఫరెన్స్ లేదు అన్నారు. పూర్వం 2007 కన్నా ముందు కరస్పాండెన్స్ వచ్చిందని చెప్పారు. Immediately, when you brought this to my notice yesterday in my Chambers, in the afternoon itself, I spoke to the Principal Secretary and he has agreed for the same and he is taking the action.

శ్రీ దాచూరి రామిరెడ్డిః ఇందులో 2010 రిఫరెన్స్ వుంది సార్. (మైకు లేదు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అమెండ్ చేయడమేమిటండీ. వాళ్లు రిగ్రెట్స్ చెప్పాలండీ.

మిస్టర్ ఛైర్మన్ః అమెండ్ చేయడం కాదండీ. అప్పుడూ.. మీ సీపీఐ సుబ్బరాజు గారు రాశారు. దాని మీద కరస్పాండెన్స్ జరిగింది. దాని తరువాత అన్నారు – that they are going to give us. నేను కూడా మాట్లాడాను. You please wait. Orders will come.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా.. ఇది మీకు తెలియకుండానే ఇచ్చారా?

మిస్టర్ ఛైర్మన్ః అదేమీ లేదమ్మా. నేను ఆల్‌రెడీ మాట్లాడాను.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్ )ః అధ్యక్షా.. ఇది మీరొక్కరే రిస్క్ తీసుకుని పరిష్కరించే అంశం కాదు. It is also a constitutional body, the elders' Committee, the Elders' House. కేవలం ఎమ్మెల్యేలని ఏ విధంగా జీఓలో పెడతారు? మీరు తెలిసినటువంటి వాళ్లు కాబట్టి రిస్క్ తీసుకున్నారు. Let the issue be discussed. It is nothing, but, insulting the elders' House. Since they have insulted, the debate should take place. అసలు కేవలం ఎమ్మెల్యేలకే ఎట్లా ఇస్తారు? Who is that Officer and what authority they have got?

మిస్టర్ ఛైర్మన్: ప్రభాకర్ రావు గారూ.. మళ్లా అదే చెబుతారు మీరు. 2007 కన్నా ముందే కరస్పాండెన్స్ వచ్చిందని వాళ్లు చెప్పారు కదా. దాని ప్రకారమే చేశారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: సార్, ఈ జీఓలో ఆ విషయం లేదు సార్. (జీఓ కాపీని గౌరవ ఛైర్మన్‌కు చూపించసాగారు)

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్ ): ప్రతి గవర్నమెంట్ ఆర్డర్‌లో కూడా ఎమ్మెల్సీలను ఇంక్లూడ్ చేయడం లేదు సార్.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: సార్. మేము రాష్ట్రమంతా బస్సుల్లో తిరిగేవాళ్లము. వాళ్లలాగా కార్లలో, రైళ్లలో తిరిగే వాళ్లం కాదు.

మిస్టర్ ఛైర్మన్: ప్రభాకర్ రావు గారూ.. లెజిస్లేటర్లందరికీ బస్సు పాసులున్నాయి. ఎక్స్-లెజిస్లేటర్ అయినప్పుడు మీకు బాధ. ఎక్స్-లెజిస్లేటర్ కానే లేదు కదా!

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, ఇందులో 2010 రిఫరెన్స్ వుంది.

డా. శ్రీమతి మసాల పద్మజ ( కర్నూలు): ఎక్స్‌టెన్షన్ ఆఫ్ బస్ పాసెస్ విషయంలో స్పౌసెస్‌ను కూడా ఇంక్లూడ్ చేయమనండి. కేవలం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే కాదు. స్పౌసెస్‌ను కూడా ఇంక్లూడ్ చేయమనండి.

మిస్టర్ ఛైర్మన్: డిపార్టుమెంట్ నుండి నిన్న లెటర్ కూడా ప్రాసెస్ చేశారు. నిన్న ఈవెనింగ్ సంబంధిత సెక్రటరీ గారితో కూడా నేను మాట్లాడాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: సార్, మీకు తెలియకుండానే ఎట్లా పంచారు?

మిస్టర్ ఛైర్మన్: ఏమమ్మా.. ఏం మాట్లాడతారు మీరు?

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి: (నామినేటెడ్ ) అసలు ఇది తయారు చేసినవాళ్లెవరు సార్?

మిస్టర్ ఛైర్మన్: జనార్ధన రెడ్డి గారూ.. ఈ హౌస్ కాన్‌స్టిట్యూట్ కాకముందే మొదలయ్యింది. Now, they are going to extend to all the Legislators. ఆల్‌రెడీ వ్రాశారండీ. తప్పకుండా అనుమతి వస్తుంది.

శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డి: అధ్యక్షా, 2007 లో ప్రాసెస్ మొదలయ్యిందని చెబుతున్నారు. అది కరెక్టే. కానీ, ఆ సంబంధిత అధికారులకు ఇప్పుడు కౌన్సిల్ వున్నదని తెలియదా? 30 మంది రిటైరయ్యారని తెలియదా? మరో 30 మంది ఈ నెలలో రిటైరవుతున్నారని తెలియదా? ఆ వివరణ కోరాలి అధ్యక్షా. అంటే అధికారులకు కౌన్సిల్ అంటే తమాషాగా అనిపిస్తోందా?

MR. CHAIRMAN: I will take appropriate action. You leave it to me. That's all.

శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డిః అధ్యక్షా.. మీరు చర్యలు తీసుకుంటారు. నేను అనేది అది కాదు. అసలు ఈ విధమైన నిరాదరణ దేనికి? అవమానపరచడమేమిటి?

మిస్టర్ ఛైర్మన్ః అదేమీ లేదండీ. Only for Legislators. అన్నదానికి ఓన్లీ వాడారు. అంతకంటే వేరే ఏమీ లేదు. Anyway, I will take the action.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా.. నేను సెక్రటరీ గారితో మాట్లాడాను. అది బై మిస్టేక్ కాదు సార్, కావాలనే ఇచ్చారు.

డా. శ్రీమతి మసాల పద్మజః అధ్యక్షా.. అది చాలా చిన్న అమెండ్‌మెంట్. దీంట్లో స్పౌసెస్‌ను కూడా ఇంక్లూడ్ చేయమనండి.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డిః అధ్యక్షా.. ఈ విషయంలో సంబంధిత అధికారులకు మీ ద్వారా నోటీస్ ఇవ్వాలి. Notice should be sent to him and he should be called before the Council to explain.

MR. CHAIRMAN: I will take action అన్నాను కదా. You leave it to me.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డిః ప్రతి దానికీ మీరు చర్యలు తీసుకోవడం ఎట్లా సాధ్యమవుతుంది అధ్యక్షా!

మిస్టర్ ఛైర్మన్ః మరి మీరు తీసుకుంటారా! The House will take action, but not myself.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డిః ఇన్నిసార్లు చర్చ జరిగింది.

MR. CHAIRMAN: I have understood the feelings of the House. I know the feelings of the House and I shall call the concerned, talk to them and then, I will proceed accordingly. Please leave the matter to me. ..Is it the way to run the House?

SRI T.G.V. KRISHNA REDDY: Thank you, Sir.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మీద సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు గారికి మాట్లాడేందుకు అవకాశం కల్పించి, రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చితిని తొలగించండి.

మిస్టర్ ఛైర్మన్ః ఎన్నిసార్లు మాట్లాడతారమ్మా**!** This is not the way of running the House. మీరు కూర్చోండమ్మా. సభా సాంప్రదాయాలను గౌరవించండి. వారు లేచినప్పుడు, మీరు మాట్లాడతారు. ఇలాగైతే సభని ఏం నడుపుతాం? ప్రజాస్వామ్యం మనది. Democracy is democracy. Do not make mockery of Democracy.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్ సబ్మిషన్ ఏమిటంటే, గత 15 రోజుల్లో మేమేమీ దీని గురించి మాట్లాడలేదు. కానీ, ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తే చాలా బాధ వేస్తోంది. హైదరాబాదులో ఆంధ్రా, రాయలసీమ ప్రాంతం నుండి వచ్చిన వారికి రక్షణ వుందా? రక్షణ వుండేటటువంటి పరిస్థితి వుందా? తెలంగాణా వుండాలా, లేదా అనేటటువంటి విషయంలో ఎవరి అభిప్రాయాలు వారికి వుంటాయి. తమ

అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే అధికారం, వాక్ స్వాతంత్ర్యం ప్రతి ఒక్కరికీ వుంది. కానీ, తెలంగాణాకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడినట్లైతే, వారిని వెంట తరిమికొడతాం అని మాట్లాడే మాటలు గాని, ఒక వర్గం వారు, ఒక పార్టీకి సంబంధించిన వారు హెచ్చరికలు చేయడం, అసెంబ్లీలో ఒక శాసన సభ్యుడిని కొట్టడం ఇవన్నీ కూడా రకరకాలుగా జరుగుతున్నాయి. అంటే హెచ్చరికలు చేసి, తెలంగాణాకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా సరే వాళ్లని ఒక బాదు బాదుతాం, ఇక్కడ వుండనివ్వం అనే హెచ్చరికలు చేయడమనేటటువంటిది దురదృష్టకరమైన విషయం. హైదరాబాద్ అనేది ఎవ్వరి ఎస్టేటూ కాదు. ఇది అందరికీ సంబంధించినటువంటిది. ఈవెన్ ఇక్కడే కాదు, భారతదేశం మొత్తం మీద ఎక్కడికైనా వెళ్లవచ్చు. అమెరికా వెళ్లవచ్చు. జపాన్‌లోనూ, ఆస్ట్రేలియాలోనూ నివసిస్తున్న వాళ్లున్నారు. ఇది అందరి హక్కు సార్. అంతేగాని, హైదరాబాదులో మీరు మాట్లాడటానికి వీల్లేదు. తెలంగాణాకు వ్యతిరేకంగా వాయిస్ రెయిజ్ చేయడానికి వీల్లేదు. రెయిజ్ చేస్తే చంపేస్తాం, పొడిచేస్తాం అనేటటువంటి పద్ధతులు వుంటే.. ఏమిటి సార్ ఇది? మేము ఎక్కడున్నట్లు సార్? మాకేమన్నా రక్షణ ఉండేటటువంటి పరిస్థితి వుందండీ.

ఉద్యమాలు చేయొచ్చు సార్. ఉద్యమాలు చేసినంత మాత్రాన మేము కూడా వారికి అనుకూలంగా మాట్లాడాలనే పరిస్థితి వచ్చింది కాబట్టే మేము ఇవాళ వాయిస్ రెయిజ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేదంటే మేము ఇంతవరకు వాయిస్ రెయిజ్ చేయలేదు. ఎందుకులే అని వూరుకోవడం జరిగింది. కానీ, వాళ్ల మాత్రం మాట్లాడితే – మిమ్మల్ని ఏం చేస్తామో చూడండి, ఇక హైదరాబాదు నుండి తరలిస్తాం. తరలించి కొడతాం అనంటే – కొట్టమనండి సార్. కొట్టడమేమిటి సార్? ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అయితే అవ్వనివ్వండి సార్. మొన్న ఒక శాసన సభ్యుడిని కొట్టినప్పుడు, ఆ కొట్టిన శాసన సభ్యుని మీద తగినటువంటి చర్యలు తీసుకోవడంలో శాసనసభా పక్షం విఫలమయ్యింది సార్. విఫలమవ్వడం వల్లే ఈ రిపిటీషన్స్ జరుగుతున్నాయి. సరైనటువంటి పనిష్మెంట్ ఇవ్వలేదు.

గతంలో నారాయణరావు గారు శాసన సభ స్పీకర్‌గా వున్నప్పుడు, ఒక శాసన సభ్యుడు ఈ రకంగానే లోపలకు వచ్చి గొడవ చేస్తే, 45 days imprisonment వేశారు. తిరిగి 25 రోజుల తరువాత ఆయన సుప్రీంకోర్టు నుండి స్టే ఆర్డరు తెచ్చుకుంటే బెయిల్ ఇచ్చారు. బెయిల్ ఇస్తే మిగిలిన 15 డేస్‌కో, 20 డేస్‌కో మళ్లీ స్పీకర్ గారు పనిష్మెంటు ఇవ్వడం జరిగింది. సెకండ్ టైం మళ్లీ పనిష్మెంటును అవాయిడ్ చేయడం జరిగింది. ఆ విధంగా శాసన సభ గౌరవాన్ని కాపాడినటువంటి సంఘటనలు చరిత్రలో వున్నాయి. మరి ఆ సంఘటనలేవీ పరిశీలనలోకి తీసుకోకుండా ఒక శాసన సభ్యుడిని కొడితే వారం రోజులు సస్పెండ్ చేశామని చెప్పేయడంతో ఈ రోజు మాకీ ప్రమాదం రావడం జరిగింది. వీళ్లని తన్నినా ఫర్వాలేదు, కొట్టినా ఫర్వాలేదు. ఈ శాసనసభలోనే ఓ శాసన సభ్యుడిని తన్నితేనే ఎవరూ ఏం చేయలేకపోయారు, అలాగే గవర్నర్‌ని అవమానపరిస్తేనే ఎవ్వడూ మా మీద చర్యలు తీసుకోలేకపోయాడు, అందుచేత, ఆంధ్రా, రాయలసీమ ప్రాంతం నుండి వచ్చిన వాళ్లను ఏమైనా చేయగలమనే ఒక సిగ్నల్ ఇవ్వడమనేది దుర దృష్టకరం. ఇది ఆంధ్రప్రదేశ్‌లో అందరి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. అందుచేతనే మాకు రక్షణ కావాలి. దీని మీద చర్చ జరగాలి. ఇది ఎవ్వరి ఆస్థి కాదు, ఎవ్వరి సొంతం కాదు. Hyderabad is the Capital. రేప్రొద్దున రాష్ట్ర విభజన అయిపోయి, ఇది వాళ్లకే క్యాపిటల్ అయిపోయినా కూడా మేము ఇక్కడికి రావడానికి హక్కు లేదా? మేము మద్రాసు వెళ్లడం లేదా? ఢిల్లీకి వెళ్లడం లేదా? బెంగుళూరు వెళ్లడం లేదా? ఆంక్షలేమిటి? చుట్టూరా గోడలు కడతారా! ఇది సరైనటువంటి విధానం కాదు సార్. అందుచేత దీని మీద చర్చ జరగాల్సినటువంటి అవసరం వుంది. ఇది ఎవరి సొత్తూ కాదు.

దీని మీద అందరూ మాట్లాడాల్సిన అవసరం వుంది. ఎవరి మటుకు వాళ్లు మేము నోరు మూసుకుని పూరుకుంటే మేము భయపడి మాట్లాడటం లేదనేటటువంటి సిగ్నల్ వెళుతోంది. ఇది సరైంది కాదు.

ఉ.10.20

మమ్మల్ని భయపెడుతున్నారా వాళ్ళు. భయపడడం వల్లే మీరు మాట్లాడడం లేదు, నోరు విప్పడం లేదనే సంకేతాలు వెళుతున్నాయి. ఆ సంకేతాలు మంచిది కాదు. తెలుగువారి ఆత్మగౌరవానికి, అవమానకరమైన ఏ చర్యలనైనా మేం ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉన్నాము. ఇది సరైంది కాదు. దీనిపై చర్చ జరగాల్సిందే. దీనిపై తీర్మానం చేయాల్సిందే. శ్రీకృష్ణ కమిషన్ ఎందుకు వేశారు? కమీషన్ తాలూకు నివేదిక అమలు చేయాలి కదా !

Mr. CHAIRMAN: I am not allowing any discussion.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ! దయచేసి దీనిమీద చర్చ పెట్టండి. ప్రభుత్వాన్ని కూడా ముందుకు రమ్మనమనండి. ఎన్నాళ్ళని avoid చేస్తారు? Sir, there should be some discussion. మాట్లాడమనండి. వాళ్ళు మాట్లాడతారు. మేము మాట్లాడతాము. అందరూ మాట్లాడతారు. రాజేశ్వరరావు గారు వాళ్ళు చెప్పారు. వాళ్ళ ఆర్గ్యుమెంట్ వాళ్ళు చేస్తారు. మా ఆర్గ్యుమెంట్ మేం చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావుగారు. ఇది పెద్దల సభ. మనం ఏం మాట్లాడినా సిట్యుయేషన్ సీరియస్‌గా ఉంది. మనం ఏమంటే further గా we should not contribute to raise the emotions of the people of the State. ఇది పెద్దల సభ కాబట్టి ఎంతవరకు మాట్లాడాలో అంతవరకు మనం మాట్లాడాము.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఏదో అక్కడ చేశారు. అక్కడ జరిగిందని మనం కూడా we should not continue this.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మీకే దెబ్బ తగిలింది. ఇంకా తగ్గలేదు కదా అధ్యక్షా !

మిస్టర్ ఛైర్మన్ : తగ్గిపోయింది. తగ్గిపోయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మా ఛైర్మన్‌గారికి దెబ్బతగిలిందంటే మాకు బాధగా ఉండదా ?

మిస్టర్ ఛైర్మన్ : తగ్గిపోయిందమ్మా, తగ్గిపోయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: పాలడుగు వెంకట్రావు గారికి దెబ్బతగిలింది. ఆయన పడిపోయారు. మీకు దెబ్బ తగిలి ఇప్పటికీ కుంటుతూ నడుస్తున్నారు. ఎంత బాధగా ఉంటుంది సార్, మిమ్మల్ని చూస్తుంటే మాకు.

(సభలో నవ్వులు)

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : అధ్యక్షా గవర్నర్ గారికి అవమానం జరిగి, ఛైర్మన్ గారికి దెబ్బతగిలితే ఏ విధమైన చర్య లేదంటే ఎక్కడికి వెళ్ళాలి సార్ మనం? మేం ఎక్కడికి వెళ్ళాలి చెప్పండి?

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ఇది ఎక్కడికి వెళుతుందో. కృష్ణా రెడ్డిగారూ enough is enough, please don't repeat it again and again. అయిందేమో అయిపోయింది. మన గురించి మనం చెప్పుకోవడం.......

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : తగిన చర్యలేవని అడుగుతున్నాము అధ్యక్షా !

మిస్టర్ ఛైర్మన్ : గవర్నర్ గారు ఎంత డిగ్నిఫైడ్‌గా, కామ్‌గా ఉన్నారు. That chapter is completed.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ బొమ్మిడి నారాయణరావు : (పశ్చిమ గోదావరి ) ఈ చర్యలు పునరావృతం కావా?

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : ఈ చర్యలు పునరావృతం కాకుండా చూసేటటువంటి బాధ్యత. మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మీరు మా నోర్లు మూస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : లేదండీ at the same time ఎవరెక్కువ మాట్లాడారని చూస్తే కృష్ణారెడ్డిగారే ఎక్కువగా మాట్లాడారు.

(అంతరాయం)

SRI TIRUMALA SRINIVASULU: (KURNOOL) Sir, I would not like to go into the serious law and order problems. I would like to say that we have faced a very practical problem. Myself and My wife stay in Panjagutta. We are very much dependent on curry points, there are several curry points they don't function in the morning as well as in the night because some telangana people are coming and saying to close the shops. So, this was the practical problem which we had faced and I would like the Home Minister to have some type of solution for these things.

మిస్టర్ ఛైర్మన్ : మీరు చెబుతున్నారు. మధ్యలో కృష్ణారెడ్డిగారే ఇంటర్‌ఫియర్ అయ్యారు.

SRI TIRUMALA SRINIVASULU: Sir, Daily we can't go and eat in Five Star Hotel and we can't get food from Five Star Hotel. We have no cook. Myself and my wife have to go to curry point everyday. But, we can't get anything over there because shops are closed.

శ్రీ చుక్కా రామయ్య : నేను ఒక మీటింగ్‌కి పోయినపుడు అక్కడ హరీష్‌రావుతో ''కొడ్తే భావ్యం కాదని'' చెప్పాను. మీరెవరూ ఆ మీటింగ్‌కు వెళ్ళలేదు. నేను వెళ్ళాను. అందరికీ స్వేచ్ఛ ఉన్నది. అధ్యక్షా! తెలంగాణాలో ఐదు ఆరు వందల మంది చనిపోయారు. దానిని మాత్రం మీరు చూపించదలచుకోలేదు. తెలంగాణ పరిస్థితుల గురించి మాత్రం చర్చించదలచుకోలేదు.

చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా!

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ హోం మినిస్టర్ గారు మాట్లాడినపుడు ఏం చేస్తారు? చెప్పండి. తిరస్కరించిన అయిన తరువాత కూడ కాంట్రాక్ట్ లేబర్, వేజెస్ గురించి మాట్లాడారు. I allowed also, what is this.

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ( మహేశ్వరం ): అధ్యక్షా ! గత సంవత్సరన్నర నుండి రాష్ట్రంలో జరుగుతున్న అంశాల గురించి ఇక్కడ ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదనుకుంటున్నాము. ఎందుకంటే ఈ సమస్య ఇక్కడ పరిష్కారం కాదనే విషయం మనందరికి తెలిసినదే. కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న ఈ సమస్య గురించి ఎంత మాట్లాడినా వినడానికి మాత్రమే పరిమితమవుతుంది. గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలేదైతే ఉందో అవి గత సంవత్సరం నుండి రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు. ఇది ఒక సున్నితమైన అంశంతోటి మిళితమై ఉందనేది మనందరికీ తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్రంలో ఎక్కడైనా ఏ చిన్న సంఘటన జరిగినా కూడా సాధ్యమైనంతవరకు ప్రభుత్వం తరఫున ప్రికాషన్స్ తీసుకోవడం జరుగుతోంది. ఆ సంఘటనలు ఉత్పన్నమవుతున్నపుడు దానివల్ల అటు వ్యక్తులకు కానీ, ఇటు ప్రభుత్వ ప్రైవేట్ ఆస్తులకు కానీ నష్టం వాటిల్లకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాము. గత సంవత్సరం జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఇంకా జాగ్రత్తలు తీసుకొని ఎక్కడెక్కడ ఎలాంటి ప్లేసెస్‌లో ఇలాంటి సమస్య ఉత్పన్నమవుతుందో అక్కడ చర్యలు తీసుకోవడం జరిగింది.

గౌరవ సభ్యులు రైజ్ చేసినట్లు శాసనసభలో మొన్న జరిగిన సంఘటనలకు సంబంధించిన వివరాలు సేకరించమని ఆ రోజే గౌరవ స్పీకర్‌గారు సిటీ సిపిగారికి ఆదేశాలివ్వడం జరిగింది. ఆరోజు ఆ సంఘటన అసెంబ్లీలోపల జరగలేదు. బయట ప్రెస్ దగ్గర జరిగింది. దానికి సంబంధించిన ఎంక్వైరీ పూర్తి చేసిన తరువాత ఏ పర్సన్ అయితే బాధ్యులని తేలిందో, ఆ పర్సన్ మీద స్పీకర్‌గారి ఆదేశం మేరకు చర్య కూడా తీసుకోవడం జరిగింది. ఎక్కడైనా, ఎరిద్వారానయినా ఇలాంటి సమస్య ఉత్పన్నమవుతుంది, వీళ్ళవల్ల ఇబ్బంది అవుతుంది అని సంబంధిత పోలీసు స్టేషన్‌లో చెప్పినపుడు ఆ ప్రికాషన్స్ తీసుకోవడం జరిగింది. ఈ సున్నితమైన అంశాన్ని ఇక్కడ మనం చర్చించలేమని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎవరి మీద చర్యలు తీసుకున్నారు? ఒక డ్రైవర్ మీద చర్య తీసుకున్నారు. అది పెద్ద గొప్పాండి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక డ్రైవర్ మీద చర్య తీసుకున్నామని చాలా ఘనంగా చెబుతున్నారు. ఒక శాసనసభ్యుడు తన్నండ్రా వాడిని అంటే, అతని మీద ఏ విధమైన చర్య తీసుకున్నారు? అటు శాసనసభ సభాపతి చర్య తీసుకోక, ఇటు మీ ప్రభుత్వం చర్య తీసుకోక ఎవరండీ చర్యలు తీసుకుంటారు? మీరు మీరు చేతనైతే తన్నుకుని చావండి. మేమేమీ ఇంటర్ ఫియర్ అవ్వమనేటటువంటి భావం ఈ ప్రభుత్వం కల్పిస్తోంది. ఎవరి మీద చర్య తీసుకున్నారు? ఒక డ్రైవర్ మీద చర్య తీసుకోవడం ఘన కార్యమా ? దానికింత చర్చా? శాసన సభ్యుని మీద చర్య తీసుకోలేరాండీ. గతంలో జరిగిన సంఘటనల మీద హానరబుల్ స్పీకర్‌గారు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఊరికే కేజువల్‌గా తీసుకోవడమంటే ఇది సరైనది కాదు. ఇక్కడ శాసన సభ్యులకే రక్షణ లేనటువంటి పరిస్థితులుంటే రాష్ట్ర ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తారు ? దయచేసి దీనిని మసిపూసి మారేడుకాయ చేయడం వల్ల ప్రయోజనం లేదు. సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. కానీ మన తాలూకు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలేమిటి ? అని వాళ్ళు అడుగుతున్నారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలడుగుతున్నారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలే కాదు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు కూడా కేంద్రప్రభుత్వం తెలుసుకోవాలి. తెలంగాణా ఇష్యూ మీద శాసనసభలోనూ, శాసన

మండలిలోనూ ఒక తీర్మానం పెట్టండి. శాంతింప చేద్దామంటే జరిగేటటువంటి పని కాదు. దీనిమీద చర్చ జరగాలి. తీర్మానం పెట్టండి.

(అంతరాయం)

ఉ.10.30

Mr. CHAIRMAN: I disallowed adjournment motions in the House. Still you have participated in all the adjournment motions. But, again and again you are repeating the discussion on adjournment motions.

Now, Question Hour. At the request of the Hon'ble Member L.C.Q. No. 5083 (91) Is postponed. Janardhan Reddy Garu please put your question.

పోలీసువ్యవస్థలో టెట్రా కమ్యునికేషన్ సిస్టం

LCQ No. 92 (5344) SRI KANAKULA JANAARDHAN REDDY, MLC

Will the Minister for Home be pleased to state:

a) Whether it is a fact that the Hyderabad City Police Officials are contemplating to establish tetra Communications System (Ultra Modern Communications System):

b) Whether it is also a fact that several allegations of irregularities have been found in awarding the contract to ICOMM-DAMM; and

c) If so, the action taken in this regard?

MINISTER FOR HOME (MS. P. SABITHA INDIRA REDDY)

a) Yes Sir.

b) No, Sir.

c) Does not arise.

Mr. Chairman: I am not allowing.

(తెలంగాణా అంశం పై సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం)

మిస్టర్ చైర్మన్ : మనం ప్రతీసారీ హౌస్‌ని అడ్జర్న్ చేయడం బాగుండదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, తీర్మానాన్ని ప్రతిపాదించవలసిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్య తీసుకోవాలి.

శ్రీమతి మసాల పద్మజ: రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి.

(సభకు అంతరాయం)

Mr. Chairman: Now, the House is not in order.

(The House adjourned at 10.33 a.m., for fifteen minutes)

మ.12.40

(THE HOUSE REASSEMBLED AT 12.48 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

మిస్టర్ ఛైర్మన్ ః పరీక్షల సందర్భంగా సభ తరపున ఒక విజ్ఞప్తి, తీర్మానం, అప్పీల్ .

**తీర్మానం**

ఈ నెల 7వ తారీఖు నుండి 10వ తరగతి, ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరగబోతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు మరియు వారి తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకుని, పరీక్షలు **"యధావిధిగా"** జరగడానికి అన్ని పక్షాలు, నాయకులు తోడ్పడవలసిందిగా ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

దీనికి సంబంధించి, అధికారులు, వివిధ పక్షాల నేతలు సంయమనంతో, పరస్పర సహకారంతో సహకరించడం ద్వారా విద్యార్థుల "బంగారు భవిష్యత్తు"కు శాంతియుత, ప్రశాంత వాతావరణంలో, అంతరాయం లేకుండా పరీక్షలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రజానీకం ప్రత్యేకించి మీడియా మిత్రులను తమ తమ వంతు తోడ్పాటును అందించాలని ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

మ. 12.50

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఉదయం మేము అడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చాము. ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై చర్చించాలి. శ్రీ కృష్ణ కమీషన్ నివేదికననుసరించి కేంద్రప్రభుత్వం నిర్ణయం వెంటనే తీసుకోవాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి. ఈ రాష్ట్ర సమస్యను చర్చించి శ్రీ కృష్ణక మీషన్ నివేదికను అమలు జరిపేలా చర్యలు తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని చేసేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ఉదయం జరిగిన చర్చలో సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పారు. You have shared their views and feelings and they have shared your opinions and sentiments. బడ్జెట్‌పై సాధారణ చర్చకు ఇంకా ఒకరిద్దరు సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవలసి ఉన్నది. ఆర్థిక శాఖామంత్రిగారు వచ్చారు. ఇప్పుడు రిప్లై ఇస్తారు. He is ready to give clarifications as he has come here with full preparation and records.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇంకా మాట్లాడవలసిన వారు ఉన్నారు. మేము కోరేదేమంటే....

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మేము మంత్రిగారికి అసౌకర్యం కలిగించాలని కాదు. సోమవారం నాడు రిప్లై ఇస్తే బాగుంటుంది. మంత్రిగారి రిప్లై ముందు ఇంకా మాట్లాడవలసిన వారు ఇంకా ముగ్గురు, నలుగురు ఉన్నారు. సోమవారం నాడు రిప్లైకి మేము సహకరిస్తాము. లంచ్ బ్రేక్ ఇవ్వకుండా సోమవారం నాడు పూర్తి చేద్దాము, దయచేసి ఈ విషయంలో సహకరించమని మావైపునుండి కోరుతున్నాము.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ( ఆత్మకూరు ) : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు గానీ, మిగిలిన పెద్దలు గానీ బి.ఏ.సి.లో 6 రోజుల పాటు, బడ్జెటుపై జనరల్ డిస్కషన్ చేయాలని అనుకోవడం జరిగింది. దాని ప్రకారమే ఈ రోజు శాసనసభలో రిప్లై అయిన తరువాత ఇక్కడ కూడా రిప్లై పూర్తి చేయాలని అనుకున్నాము. దీనిపై ఇప్పటికే గౌరవ సభ్యులు నలుగురు మాట్లాడారు. ఇంకా ఒకరిద్దరు మాట్లాడవలసి ఉంటే ఇవాళ సమయమున్నది, మాట్లాడవచ్చు. నేను గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే శ్రీ కృష్ణ కమీషన్ రిపోర్టును కేంద్రప్రభుత్వానికి అందచేయడం జరిగింది. దానిపై కేంద్ర హోంశాఖామాత్యులు ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అందులో కొన్ని పార్టీల యొక్క అభిప్రాయాలు తమ వద్దకు రాలేదన్న ఆలోచనతో మరొకదఫా చర్చలకు పిలుస్తామని వారు చెప్పడం జరిగింది. ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడానికి కొంత సమయం పడుతుంది. ఇవన్నీ చూసుకొని ఆ రిపోర్టును ఏ విధంగా అమలు చేస్తారనేది కేంద్రప్రభుత్వం ముందు ఉన్నటువంటి అంశం. ఇవాళ ఆ కమీషన్ రిపోర్టును ఆధారంగా చేసుకొని శాసనమండలి సభ్యులు చర్చించేందుకు అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. సమాధానం కూడా ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వం నుండి వచ్చే అవకాశం లేదు. దయచేసి నేను గౌరవ సభ్యులను తమద్వారా కోరేదేమందే బడ్జెట్పై సాధారణ చర్చపై ఇంకా మాట్లాడవలసిన సభ్యులు మాట్లాడితే, అందుకు అనుగుణంగా సమాధానం చెప్పి ఈ రోజు జనరల్ డిస్కషన్ పైన ప్రభుత్వ సమాధానం పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దయచేసి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రస్తుత కార్యక్రమాన్ని పూర్తి చేసుకొన్నట్లైతే బాగుంటుందని నేను మీ ద్వారా అన్ని పక్షాల నాయకులను కోరుతున్నాను. సోమవారం నాడు చాలా అజెండా ఉన్నది. శాసనసభలో డిమాండ్స్ ప్రవేశ పెట్టే అవకాశమున్నది. అప్రాప్రియేషన్ బిల్లు మార్చి,29నాటికి పూర్తి చేసుకోవాలనే నిబంధన మనముందు ఉంది. ఒక రోజు ఆలస్యం జరిగినా కూడా ఈ ఆలస్యానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది కాబట్టి దయచేసి జనరల్ డిస్కషన్పై మాట్లాడవలసిన సభ్యులు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు దానిపై రిప్లై ఇచ్చి పూర్తి చేయడానికి గౌరవ సభ్యులు సహకరించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

SRI PUVVADA NAGESWARA RAO : Chairman, Sir, to straighten the records, we are not prepared to participate in the proceedings of this august House. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు విషయమై 8 పార్టీలు వెళ్లి వారి తాలూకు అభిప్రాయాలు చెప్పారు. కొన్ని పార్టీలు వెళ్లలేదు. కేంద్రప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. సమాధానం చెప్పవలసింది కేంద్రప్రభుత్వం. The ball is in the Court of the Government of India but not in the hands of various Political Parties. When the situation in the state is quite fluid, delicate and sensitive, they cannot keep silent. It is now high time for the Government of India, particularly the Ruling Party at the Centre to act in a swift manner.

మిస్టర్ ఛైర్మన్ ః ఎవరి ప్యూపాయింట్ వారికి ఉంది. Now the point is.... I am calling Sri Jalli Wilson to speak.

శ్రీ దాడి వీరభద్రరావు ః మంత్రిగారు ఇంత ఆదరాబాదరాగా రిప్లై ఇవ్వకుండా ఉంటే బాగుంటుంది. శాసన సభలో డిమాండ్స్ ఉంటాయి కాబట్టి డిమాండ్స్ మీద చర్చకు సమయం కావాలి కాబట్టి అక్కడ రిప్లై ఇచ్చారు. కానీ, ఇక్కడ ఒక రోజు టైం తీసుకోవడానికి అవకాశం ఉంది. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చి రెండు నెలలు పూర్తయింది. దాని మీద రాజకీయ పార్టీల తాలూకు సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రాజకీయపార్టీలే కాదు ఇక్కడ ఉన్నటువంటి చట్ట సభలు దీనిపై చర్చ జరిపి ఒక తీర్మానాన్ని చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రజాప్రతినిధుల తాలూకు అభిప్రాయాలను తీసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. వారి అభిప్రాయాలను చట్టసభలలో చెప్పగలిగే అవకాశం ఇవ్వాలి. అందుకు సంబంధించి ఇక్కడ ఓటింగ్ పెట్టి ఇక్కడి సభ్యుల తాలూకు అభిప్రాయాలను, సూచనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. ప్రస్తుతం రాష్ట్రమంతా అతలాకుతలం అవుతున్న సంగతి మనకు తెలుసు. లా అండ్ ఆర్డర్ మన పరిధి దాటిపోయే పరిస్థితి ఉన్నది. దీనిని తప్పించుకుపోతే ప్రయోజనం ఉండదు. చర్చ జరగాలని మా కోరిక. చర్చ జరిగిన తరువాత ఓటింగ్ పెట్టండి. అలాగే, ప్రజా ప్రతినిధుల తాలూకు అభిప్రాయాలను సేకరించి సమైక్యాంధ్రాకు అనుకూలమా కాదా అనే అంశాలపై ఓటింగ్ తీసుకోవాలి. సమైక్యాంధ్రాకు కట్టుబడి ఉండాలనేది మా తాలుకు డిమాండ్. శ్రీ కృష్ణ కమిటీ నివేదికను అమలు జరపాలనేది మా తాలూకు డిమాండ్. దీనిపై చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాము.

(అంతరాయం)

MR. CHAIRMAN: The Hon'ble Leader of the Opposition he extensively participated in the Budget proceedings.

మ. 1.00

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు ఈ విషయాలు బాగా తెలుసు, వారికి తెలియదని కాదు, కానీ బడ్జెట్ పైన ఆర్థిక శాఖా మంత్రికి ఈ విషయాలు తెలుసా, తెలియదా అని అప్పుడప్పుడు టెస్ట్ చేస్తూ ఉంటారు...

మిస్టర్ ఛైర్మన్ ః బడ్జెట్ పైన ఇనీషియేట్ చేయడానికి... సుమారు (శ్రీ దాడి వీరభద్రరావుని ఉద్దేశించి మాట్లాడుతూ) ఒక గంటా, 35 నిముషాలు మాట్లాడారు...

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః వారు మాట్లాడిన తరువాత, మిగిలిన సభ్యులు మాట్లాడాలి...

శ్రీ దాడి వీరభద్ర రావు ః అందరూ మాట్లాడడానికి సోమవారానికి టైం ఇమ్మన్నాము సార్...

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, నేను కోరేదేమిటంటే, శ్రీ కృష్ణ కమీషన్ యొక్క నివేదిక మీద ఈ రోజు మనం ఇక్కడ చర్చించే అవకాశం లేదు... ఇవాళ లేనటువంటిదాన్ని మనం ఇక్కడ చర్చిద్దామనడం సాంప్రదాయానికి గొడ్డలి పెట్టు అవుతుంది. నేను గౌరవ ప్రతిపక్ష నాయకులకు చెప్పదలచుకునేదేమిటంటే, శ్రీ కృష్ణకమీషన్ వాళ్ళే అన్ని పార్టీల వారిని పిలిచి అడిగారు. ఇక్కడ కూడా శాసన సభ్యులను, శాసన మండలి

సభ్యులను, పార్లమెంటు సభ్యులను కూడా కలిశారు. అనేక సంఘాలు, ప్రజా సంఘాల వారిని కూడా కలిశారు. అలాగే వాళ్లు అందరి అభిప్రాయాలను కూడా తీసుకుని ఒక నివేదికను తయారు చేసి, దానిని కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. ఇప్పుడు ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇప్పటికే, కేంద్ర హోం శాఖా మంత్రి సుమారుగా ఎనిమిది రాజకీయ పార్టీల వారిని పిలిచారు. ఇంతకు ముందు నాగేశ్వరరావుగారు చెప్పిన విధంగా, కొన్ని రాజకీయ పార్టీల నేతలు తమ అభిప్రాయాలను వెల్లడించారు, మరి కొంత మంది చెప్పలేదు, వాళ్లు చెప్పడానికి మరొక అవకాశం కల్పిస్తామని చెప్పి కేంద్ర హోం శాఖా మంత్రి ప్రకటన చేశారు, ఆ ప్రక్రియ జరుగుతోంది. ఆ కార్యక్రమం పూర్తి అయిన తరువాత శ్రీ కృష్ణ కమీషన్ నివేదికను ఏ విధంగా అమలు చేయాలనే విషయం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలే తప్ప, ఈ రోజు దాని గురించి మనం ఇక్కడ ఓటింగ్ పెట్టుకుందామా, లేకపోతే దీనికి సంబంధించి మరొక చర్చ చేద్దామా అనే అవకాశం – బహుశా నాకు తెలిసిన పరిధిలో, తమ వంటి పెద్దలు దీనికి సంబంధించి చెప్పాలి. శాసన సభలో కానీ, శాసన మండలిలో కానీ దీనిని మనం చర్చించుకోవడానికైతే సరే గానీ, ఏ విధంగా చర్చించినా, ఎటువంటి ఫలితాలు కూడా రావు. పైగా మనకున్న సమయం వృథా అవుతుంది. గౌరవ ప్రతిపక్ష సభ్యులను నేను కోరేదేమిటంటే, దయచేసి, శ్రీ కృష్ణ కమీషన్ మీద దృష్టి మళ్ళించేదానికన్నా బడ్జెట్‌పై చర్చిస్తే బావుంటుంది. ఎందుకంటే, ఈ రోజు వార్షిక బడ్జెట్ మీద ఈ రాష్ట్ర ప్రజానీకం, పేద, మధ్యతరగతి కుటుంబాల వారు బడ్జెట్ మీద ఏ రకమైన చర్చ జరుగుతుంది అనే అంశమునకు సంబంధించి అందరూ ఎదురుచూస్తున్నారు. శాసన సభలో బడ్జెట్‌కు సంబంధించి చర్చ జరగలేదు. అన్ని పార్టీలను ఒకటికి నాలుగు సార్లు అన్ని దఫాలుగా అడిగాము, స్పీకర్‌గారు కూడా కోరారు, కానీ అక్కడ కూడా సరిగ్గా చర్చ జరగలేదు. పెద్దల సభగా ఉన్న ఈ సభలో వార్షిక బడ్జెట్ మీద చర్చ ప్రారంభమైంది. ఇందులో నలుగురు గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. మిగిలిన సభ్యులు కూడా మాట్లాడే అవకాశం ఉంది. దయచేసి, వార్షిక బడ్జెట్‌మీద మీ సలహాలు, సూచనలు ఇచ్చినట్లయితే, మరింత వివరణాత్మకంగా ఈ బడ్జెట్‌ను మనం తీసుకోవడం కానీ, ఈ ప్రజల యొక్క సంక్షేమానికి తగు చర్యలు చేపట్టడానికి మరియు అమలు చేయడానికి ఒక అవకాశం ఉంటుంది. దయచేసి, దీనిమీద దృష్టి ఉంచి, ఈ చర్చ కొనసాగాలని తమరి ద్వారా గౌరవ సభ్యులను కూడా కోరుతున్నాను.

శ్రీమతి మసాల పద్మజ : సార్, శ్రీ కృష్ణ కమిటీ నివేదికను కూడా అమలు చేయాలి...

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర హోం మంత్రి గారు 'చట్ట సభల తాలూకు అభిప్రాయాలను తీసుకోండి' అని ఒక ప్రకటన చేశారు. అప్పుడు ఉన్నటువంటి ఆందోళనల సందర్భంగా దానిని ప్రభుత్వం అమలుపరచలేదు. అనుకూలమో, ప్రతికూలమో కానీ, చట్ట సభలలో ఆ తీర్మానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టలేదు. దీని గురించి చర్చించి, చట్ట సభల తాలూకు వ్యూ తీసుకుని తమకు పంపించమని కేంద్ర ప్రభుత్వం వారు చెప్పడం జరిగింది. అది ప్రక్కకు వెళ్ళిపోయింది. ఆందోళన చేస్తున్న వారు కూడా చట్ట సభలలో ఒక తీర్మానం పెట్టండని మొన్న కూడా ఒక పార్టీ చాలా స్పష్టంగా కోరడం జరిగింది. దీనికి సంబంధించి ఒక తీర్మానాన్ని పెట్టండి. ఈ తెలంగాణాకు సంబంధించి ఏదో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టండి. దాని మీద ప్రజాప్రతినిధుల తాలూకు అభిప్రాయాలు తీసుకోవలసిన బాధ్యత ఉంది. సార్, ఇంతమంది ప్రజలు ఎన్నుకున్న వారి అభిప్రాయాలను తప్పకుండా తీసుకోవాలి కదా. చట్ట సభలలో ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను సేకరించి, కేంద్రప్రభుత్వానికి పంపించవలసిన బాధ్యత ఖచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. దానిని అవాయిడ్ చేసేసి, చట్ట సభలను ప్రక్కన పెట్టేసి, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటే ఎలా కుదురుతుంది సార్? ఇది కూడా ప్రాసెస్‌లో ఒక భాగం. దీనిని టోటల్‌గా ఎలిమినేట్ చేసే

విధానం సరైనది కాదు. తప్పనిసరిగా, చట్ట సభల సభ్యుల అభిప్రాయాలను కూడా తీసుకోవలసిన అవసరం ఉందనేది మా తాలూకు అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్ : దీనికి మంత్రిగారు రిప్లై ఇస్తారు.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, బడ్జెట్ మీద మాట్లాడమంటారా...

(ఈ నేపథ్యంలో ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ బొమ్మిడి నారాయణ రావు, సిద్ధా రాఘవరావు, మల్లుల లక్ష్మీనారాయణ, శ్రీమతి మసాల పద్మజ, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితర గౌరవ సభ్యులు "వుయ్ వాంట్ సమైక్యాంధ్ర" మరియు "జై సమైక్య ఆంధ్ర, జైజై సమైక్య ఆంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు...)

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు రిప్లై ఇస్తారు...

(గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఉదయం మనం మాట్లాడుకున్నప్పుడు ఈ అంశానికి సంబంధించి ఏ విధంగా చర్చించాలనే అంశాన్ని గురించి...

MR. CHAIRMAN : Reply by the Minister... దీని మీద అన్ని పార్టీలకు సంబంధించి...

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, 2011-12 సంవత్సరానికి గౌరవ సభకు ప్రతిపాదించినటువంటి...

SRI PUVVADA NAGESWARA RAO: The House is not in order Sir.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : వార్షిక బడ్జెట్. ఈ చర్చలో పాల్గొన్నటువంటి గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు సర్వశ్రీ దాడి వీరభద్ర రావు, చేరుపల్లి సీతారాములు, టి. భానుప్రసాద రావు, షేక్ హుస్సేన్ గార్లు ...

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గార్లు తమ స్థానాలలో లేచి, నిలబడ్డారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, సభ ఆర్డర్‌లో లేదు...

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అనేక రకాల సలహాలు, సూచనలను ప్రభుత్వానికి అందించడం జరిగింది. వారు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలు చాలా విలువైనవి. ఆ విలువైన సూచనలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ఆదాయ వనరులను బట్టి, అమలు చేయడానికి కృషి చేస్తామని చెప్పడానికి ఈ రోజు మీ ముందు ఉన్నాను అధ్యక్షా.

(ఈ నేపధ్యంలో శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీమతి మసాల పద్మజ, సర్వశ్రీ బొమ్మిడి నారాయణ రావు, మల్లుల లక్ష్మీ నారాయణ, సిద్దా రాఘవరావు తమ స్థానాల నుంచి పోడియం వద్దకు వచ్చి "వుయ్ వాంట్ సమైక్య ఆంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు.)

SRI PUVVADA NAGESWARA RAO: The House is not in order Sir.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, అదేవిధంగా మా ప్రభుత్వం 2004లో అధికారంలోకి వచ్చిన తర్వాత మా ప్రాధాన్యతలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. వాటిని అమలు చేయడం కూడా జరిగింది. గౌరవ సభ్యులకు ఆ విషయంగా అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మా ప్రభుత్వం ఈ రెండింటిని సమన్వయం చేస్తూ, అభివృద్ధిని సాధించటంలో సఫలీకృతులయ్యామని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఈ దిశగా ప్రతి బడ్జెట్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ రంగానికి సమ ప్రాధాన్యతను ఇస్తూ, అధిక నిధులను కేటాయించడం జరిగింది.

(అంతరాయం)

ఈ సంవత్సరం కూడా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, లభ్యమయ్యే వనరులను మా ప్రాధాన్యతా రంగాలకి వేటికీ కూడా నిధుల కొరత లేకుండా కేటాయింపులు చేశాము. అధ్యక్షా, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగిస్తూనే, సంక్షేమ రంగానికి అత్యధిక నిధులు సమకూర్చాలన్నది మా ప్రధాన ఉద్దేశ్యము.

(ప్రతిపక్ష సభ్యులు "జై సమైక్య ఆంధ్ర, జైజై సమైక్య ఆంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, గత ఐదు సంవత్సరాలుగా ఆర్థిక వనరుల నిర్వహణలో స్వీయ నియంత్రణ పాటించి, మన దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2008-09 నాటికి రెవెన్యూ లోటు సున్నా స్థాయికి తీసుకురావడంతోపాటు, ద్రవ్యలోటును జి.యస్.డి.పి.లో మూడు శాతానికి తగ్గించాలని, ఎఫ్.ఆర్.బి.యం. చట్టంలో లక్ష్యాలను నిర్దేశించుకుని, 2006-07 నాటికే రెవిన్యూ లోటును పూడ్చి, మిగులు సాధించి, ద్రవ్యలోటును మూడు శాతం కంటే తక్కువగా 2.10 శాతానికి పరిమితం చేయడంతోపాటు ఇదే విధానాన్ని తరువాత సంవత్సరాలలో కూడా విజయవంతంగా కొనసాగిస్తున్నాము. పన్ను వసూళ్ళ వ్యవస్థలో ఈనాడు ...

(అంతరాయం)

అధ్యక్షా, ఈ రోజు ఆర్థిక బడ్జెట్‌కు సంబంధించి, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు, తెలుగుదేశం పార్టీకి సంబంధించి...

(అంతరాయం)

2008-09 సంవత్సరంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ దాడి వీరభద్రరావు 2009-10 సంవత్సరంలో లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టి,

(అంతరాయం)

రూ.85 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున కేటాయింపులు జరిపి, 75 శాతం...

(అంతరాయం)

MR. CHAIRMAN: Reply by the Minister for Finance is over. Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Monday the 7th March, 2011.

(The House then adjourned at 1.08 p.m. to meet again at 10.00 a.m. on Monday the 7th March, 2011)